లీలావతి వృద్ధాశ్రమంలో అన్నదానం

యాడికి, అక్టోబర్ 7 (అనంత ప్రభ)
యాడికి మండలం రాయలచెరువు గ్రామంలోని లీలావతి వృద్ధాశ్రమంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించినట్లు ఆశ్రమ నిర్వాహకురాలు పరిమి కృష్ణవేణి తెలిపారు. రాయలచెరువు గ్రామానికి చెందిన ఆర్.పి ఓబుల్ రెడ్డి 13వ వర్ధంతి సందర్భంగా అతని భార్య ఆర్ పి లలితమ్మ ఆశ్రమంలోని వృద్ధులకు అన్నదానం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆశ్రమ నిర్వాహకురాలు పరిమి కృష్ణవేణి మరియు ఆశ్రమంలోని వృద్ధులు కీర్తిశేషులు ఆర్ పి ఓబుల్ రెడ్డి కుటుంబానికి కృతజ్ఞతలు తెలిపారు

స్వచ్ఛ విలేజ్ గా కత్తిమానుపల్లి

యాడికి, అక్టోబర్ 7 (అనంత ప్రభ)
యాడికి మండల పరిధిలోని కత్తిమానుపల్లి గ్రామం సుంకులమ్మ విలేజ్ ఆర్గనైజేషన్ కు స్వచ్ఛ విలేజ్ ఆర్గనైజేషన్ జిల్లా అవార్డు పొందింది. అనంతపురం ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ చేతుల మీదుగా ఈ అవార్డును ఆర్గనైజేషన్ వారు అందుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, యాడికి ఏపీఎం చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు

శ్రీ వాసవీ మాత ఆలయంలో ప్రత్యేక పూజలు

యాడికి, అక్టోబర్ 7 (అనంత ప్రభ)
యాడికి మండల కేంద్రంలోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయంలో కౌముది పౌర్ణమి సందర్భంగా శ్రీ వాసవి మాతకు ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం, ప్రతి పౌర్ణమి లాగానే 11 మంది దంపతుల చేతులు మీదుగా శ్రీ రమా సత్యనారాయణ స్వామి వ్రతాన్ని ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. స్వామివారి పూజా కార్యక్రమాలు అనంతరం భక్తులకు ఆలయ కమిటీ వారి ఆధ్వర్యంలో తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు

నేడు మెగా రక్తదాన శిబిరం

యాడికి, అక్టోబర్ 7 (అనంత ప్రభ)
యాడికి మండలము రాయలచెరువు నందు గల ఏ ఏం మొబైల్స్ మరియు ఫ్యాషన్స్ యాజమాన్యం వారు మే ఐ హెల్ప్ యు ఫౌండేషన్ మరియు సేవా బ్లడ్ సెంటర్ వారి సహకారంతో నేడు రాయలచెరువులోని నగరూర్ సర్కిల్ విజయ కాంప్లెక్స్ నందు ఉదయం 9 గంటల నుండి సాయంత్రం ఐదు గంటల వరకు రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు తెలియచేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రక్త దానం ప్రాణ దానంతో సమానమని రక్త దానం చేయడం వల్ల ఎలాంటి ఆరోగ్య సమస్యలు ఉండవని అది అపోహ మాత్రమేనని రక్తదానం చేయడం వల్ల మనలో కొత్త రక్తం ఉత్పత్తి అవుతుందని తెలియజేశారు. కావున ఈ కార్యక్రమానికి పెద్ద ఎత్తున రక్తదాతలు పాల్గొని ఈ మెగా రక్తదాన శిబిరాన్ని విజయవంతం చేయాలని,18 సంవత్సరాల నుంచి 60 సంవత్సరాల వరకు ఆరోగ్యవంతులైన యువతి యువకులు ఈ రక్తదాన శిబిరంలో పాల్గొనవచ్చని మీరు చేసే రక్తదానం మరో ముగ్గురికి ప్రాణదానం అవుతుందని, కావున ఈ రక్తదాన శిబిరంలో పాల్గొని తమ విలువైన రక్తాన్ని దానం చేయాలని ఏ ఎం మొబైల్స్ మరియు ఫ్యాషన్స్ వారు రక్త దాతలకు పిలుపునిచ్చారు

డ్రైనేజీ కాలువను క్లీన్ చేపిస్తున్న టిడిపి నాయకులు సుధాకర్

శింగనమల, అక్టోబర్ 7 (అనంత ప్రభ)
ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ ఆదేశాల మేరకు
చిన్న జలాలపురం గ్రామంలో అద్వానంగా పేరుకుపోయిన డ్రైనేజీ కాలవను అంగన్వాడి సెంటర్ దగ్గర ఉన్న కాలువను జెసిబి సహాయంతో చిన్నజలాలపురం టిడిపి నాయకులు సుధాకర్ క్లీన్ చేయించడం జరిగింది

ఘనంగా ఆదికవి, మహాకావ్యం రామాయణం రచయిత మహర్షి వాల్మీకి జయంతి వేడుకలు

కళ్యాణదుర్గం, అక్టోబర్ 7 (అనంత ప్రభ)
కళ్యాణదుర్గం తెలుగుదేశం పార్టీ ఎన్టీఆర్ గారు మహర్షి వాల్మీకి జయంతిని నిర్వహించేలా ప్రకటించారని, నేడు అందులో భాగంగానే మహర్షి వాల్మీకి జయంతి వేడుకలను ప్రభుత్వం తరపున నిర్వహించడం గర్వకార్వణం అని ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు గారు అన్నారు.. కళ్యాణదుర్గం పట్టణంలో వాల్మీకి సర్కిల్ అందరం కలసి కట్టుగా అభివృద్ధి చేసుకుందామని నూతన విగ్రహం ఆవిష్కరణ కార్యక్రమానికి విద్యాశాఖ మంత్రి వర్యులు నారా లోకేష్ గారిని ఆహ్వానించామని తప్పకుండా మంత్రి గారి చేతుల మీదుగా ఆవిష్కరణ జరిగేలా చూస్తామన్నారు.. ఉదయం ప్రజావేదిక నందు మహర్షి వాల్మీకి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా జయంతి వేడుకళను నిర్వహించారు.. అనంతరం వాల్మీకి సర్కిల్లో మహర్షి చిత్రపాటానికి వాల్మీకి సోదరులు, సోదరీమణులతో కలసి ఘనంగా జయంతి వేడుకలను నిర్వహించారు.. అలాగే పట్టణంలో కూడా అన్ని రోడ్లను వెడల్పు చేసి పట్టణాన్ని సుందరంగా తీర్చిదిద్దుతామని తెలిపారు.

యాడికి లో ఘనంగా మహర్షి వాల్మీకి జయంతి వేడుకలు

యాడికి, అక్టోబర్ 7 (అనంత ప్రభ)
మహర్షి వాల్మీకి జయంతి సందర్భంగా యాడికి మండల కేంద్రంలోని అంకాలమ్మ ఆలయ సమీపంలో వాల్మీకి సోదరులు మహర్షి వాల్మీకి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు వాల్మీకి సోదరులు మాట్లాడుతూ వాల్మీకి మహర్షి బోయ కులంలో జన్మించి తన తపస్సు వలన ఋషిగా మారారని, దాదాపు 23 వేల శ్లోకాలతో రచించిన రామ రమ్యమైన కావ్యం రామాయణము భారతీయుల సొంతమని, సమ సమాజ స్థాపనకు ప్రపంచ మానవాళికి మానవతా విలువలు నేర్పిన మహనీయుడు వాల్మీకి మహర్షి అని, కుటుంబ వ్యవస్థలో బంధాల గొప్పతనం గురించి తెలిపిన ఆదికవి వాల్మీకిని స్మరించుకోవడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. వాల్మీకి అడుగుజాడల్లో నడుద్దాం సనాతన ధర్మస్థాపనకు కృషి చేద్దామని పిలుపునిచ్చారు. సాయంత్రం మహర్షి వాల్మీకి చిత్రపటాన్ని ట్రాక్టర్ పై ఏర్పాటు చేసుకొని పురవీధుల గుండా ఊరేగించారు. ఈ కార్యక్రమంలో మేకల రామచంద్ర, పూల తోట శీనా, మేస్త్రి చంద్ర, పూలతోట రవికుమార్, పూలతోట మధు, పూలతోట ప్రసాదు, బోయ పాండు, రామాంజి, గుంత సీన, నాగార్జున, మార్కే వీరేంద్ర, పెట్నికోట రాము, ఉప్పలపాడు శివ, చంద్రపల్లి రవిశంకర్, మిద్దె జనార్దన్, పూలతోట హరి, పూజారి రాజు తదితర వాల్మీకి సోదరులు పాల్గొన్నారు

గడేకల్లులో ఘనంగా వాల్మీకి మహర్షి జయంతి వేడుకలు

ఉరవకొండ, అక్టోబర్ 7 (అనంత ప్రభ)
విడపనకల్లు మండలం గడేకల్ గ్రామంలో వాల్మీకి మహర్షి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించిన వాల్మీకి సోదరులు.వాల్మీకి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా పలువురు వాల్మీకి సోదరులు మాట్లాడుతూ హిందూ మానవ సమాజానికి ఆదర్శనీయుడైన వాల్మీకి మహర్షి రామాయణం అనే గ్రంథాన్ని రచించారని,మన మనస్సు మారితే ఎవరైనా మహానుభావులుగా ఎదగగలరని చేసి చూపించడమే కాకుండా,మానవాళికి ఆదర్శ పురుషుడిగా నిలిచిన గొప్ప వ్యక్తి,మన కులదైవమైనటువంటి వాల్మీకి మహర్షి అని కొనియాడారు.ఆయన చూపిన సత్యం,ధర్మం,నీతి మార్గాల్లో మన వాల్మీకి వంశస్థులు నడుచుకుంటూ సమాజానికి సేవ చేయడంతో పాటు,అన్ని రంగాలలో రాణించాలని పిలుపునిచ్చారు.సాయంత్రం వాల్మీకి చిత్రపటాన్ని బంగారు వర్ణంతో అలంకరించిన అశ్వరథంలో పెట్టి ఊరేగింపు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో వాల్మీకి నాయకులు హంపయ్య,దేవేంద్ర,గోపాల్,శేఖర్,భీమేష్(మాస్),హామంత్,కృష్ణ,దస్తగిరి,రాముడు, సంజీవ్, లక్ష్మీకాంత్,నెట్టి,నాగరాజు,హరి,తిప్పేరుద్ర,సీతప్ప ,అంజి,తిక్కన్న,సాయి,కిషోర్,పెద్దయ్య పలువురు వాల్మీకి సోదరులు పాల్గొన్నారు

మహర్షి వాల్మీకి జీవితం ప్రతి ఒక్కరికి ఆదర్శప్రాయం, వైఎస్ఆర్సిపి యువ నాయకులు వై. భీమ రెడ్డి

ఉరవకొండ, అక్టోబర్ 7 (అనంత ప్రభ)
వాల్మీకి జయంతిని పురస్కరించుకొని వైఎస్ఆర్సిపి యువ నాయకులు ఎమ్మెల్సీ వైస్ శివరామిరెడ్డి తనయుడు వై భీమ రెడ్డి ఉరవకొండ నియోజకవర్గంలోని తన స్వగ్రామమైన కొనకొండ్ల నందు మహర్షి వాల్మీకి విగ్రహానికి పూలమాల సమర్పించి ఘనంగా నివాళులర్పించారు. స్థానిక బస్టాండ్ ఆవరణ యందలి ఉన్న వాల్మీకి మందిరానికి గ్రామ సర్పంచ్ , వాల్మీకి సంఘ నాయకులు సాదరంగా ఆహ్వానించారు. తదనంతరం పూజా కార్యక్రమాలు నిర్వహించి వాల్మీకి విగ్రహానికి పూలమాల సమర్పించారు. ఈ సందర్భంగా వై భీమిరెడ్డి మాట్లాడుతూ వాల్మీకి జీవితం ప్రతి ఒక్కరికి ఆదర్శవంతమని, పామరుడుగా ఉన్నటువంటి ఒక వ్యక్తి సన్మార్గంలో నడిచి ఆ భగవంతుని కృప పొంది, సాక్షాత్తు రామాయణాన్నే రచించగలిగెంత ఉన్నత స్థితికి ఎదగడం గొప్ప విషయం అన్నారు. ఇలాంటి మహర్షి వాల్మీకి జయంతిని ఘనంగా జరుపుకోవడం చాలా సంతోషకరమని వ్యాఖ్యానించారు. ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోనే కాకుండా దేశవ్యాప్తంగా వివిధ రాష్ట్రాలలో వాల్మీకులు లేదా బోయ కులస్తుల ఆరాధ్య దైవంగా నిలిచిన వాల్మీకి మహర్షి యొక్క జయంతిని వారి సమక్షంలో తమ స్వగ్రామంలో జరుపుకోవడం మరింత శుభప్రదమని తెలియజేశారు. ప్రతి ఒక్కరు కూడా ఆ మహర్షి యొక్క అడుగుజాడల్లో నడిచి, సన్మార్గాన ఉన్నత స్థితికి ఎదగడానికి ప్రయత్నించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కొనకొండ్ల గ్రామ సర్పంచ్ నంచర్ల ఇందిరమ్మ, మాజీ ఎంపీపీ రామచంద్ర, వైఎస్ఆర్సిపి నాయకులు లాలెప్ప, రామాంజనేయులు, వాల్మీకి యువజన నాయకులు సంజప్ప, కొత్తపల్లి శివ, మాలాపురం కాశి, సుంకన్న, కొత్తపల్లి రాము,భాస్కర్, చిరంజీవి, పందికొండ నాగరాజు, కోనాపురం కృష్ణ, హమాలీ యూనియన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

ఆశా కార్యకర్తలతో సమావేశమైన జిల్లా మలేరియా అధికారి

యాడికి, అక్టోబర్ 7 (అనంత ప్రభ)
రాయలచెరువు, యాడికి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో ఆశా డే కార్యక్రమంలో భాగంగా మంగళవారం జిల్లా మలేరియా అధికారి ఓబులు ఆశా కార్యకర్తలతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశాల్లో ఓబులు మాట్లాడుతూ గ్రామాలలో ఫ్రైడే డ్రై డే కార్యక్రమాన్ని తప్పకుండా నిర్వహించాలని, ఇళ్లలోని ఓవర్ హెడ్ ట్యాంకులను మరియు బయట ఉన్న ప్రదేశాలను పరిశీలించి లార్వా ఉన్నచో తప్పక అబౌట్ స్ప్రే చేయాలని, ఇంటి ఆవరణను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఇంటి సభ్యులకు తెలియజేయాలని, నీరు నిల్వ ఉండకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. అనంతరం సమావేశాల్లో హాజరైన ఏఎన్ఎం లకు సూపర్వైజర్లకు వారికి ఇచ్చిన టార్గెట్లకు రక్తపూతలు తప్పక తీయాలని తెలిపారు. యాడికి, రాయలచెరువు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో ల్యాబ్ లను పరిశీలించి ల్యాబ్ టెక్నీషియన్లకు సలహాలు తెలియజేశారు. గ్రామాలలో ఉన్న ఆశా కార్యకర్తలు జ్వరం వచ్చిన ప్రతి ఒక్కరిని రక్త పరీక్షల కొరకు ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి పంపాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో తాడపత్రి మలేరియా సబ్ యూనిట్ అధికారి శ్రీనివాసులు, రాయలచెరువు ఎంపీహెచ్ఓ రామచంద్రనాయక్, యాడికి పి ఎస్ సి సి హెచ్ ఓ జుబేదా, మేల్ సూపర్వైజర్లు షబ్బీర్ అహ్మద్, రాంప్రసాద్ గౌడ్, ఫిమేల్ సూపర్వైజర్లు సైదా బేగం, శోభకుమారి, మేల్ హెల్త్ అసిస్టెంట్లు శరత్, మద్దిలేటి, మైనుద్దీన్, ఏఎన్ఎంలు, ఎం ఎల్ హెచ్ పి లు మరియు ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు

తుమ్మల మారెమ్మ జాతరలో టీడీపీ నాయకులతో కలసి పాల్గొన్న ఎమ్మెల్యే అమిలినేని

కళ్యాణదుర్గం, అక్టోబర్ 7 (అనంత ప్రభ)
అనంతపురం జిల్లా కళ్యాణదుర్గం మున్సిపాలిటీ వడ్డే కాలనీలో జరుగుతున్న గ్రామదేవత తుమ్మల మారెమ్మ జాతరకు కాలనీ టీడీపీ నాయకులు ఆహ్వానం మేరకు మండల పార్టీ నాయకులు, స్థానిక నాయకులతో కలసి జాతరకు విచ్చేసిన ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు గారికి ఘన స్వాగతం పలికారు.. గ్రామదేవత తుమ్మల మారెమ్మ అమ్మవారి ఆలయానికి వెళ్లి అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.. అనంతరం వడ్డే కాలనీకి చెందిన వడ్డే నాగరాజు, రామంజి, మాజీ కౌన్సిలర్ వడ్డే తిమ్మరాజు ఇళ్లకు వెళ్లి వారి కుటుంబ సభ్యులను ఆప్యాయంగ పలకరించి వారి ఆతిత్యాన్ని స్వీకరించారు..

నూతన గృహ ప్రవేశానికి హాజరైన మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి

రాప్తాడు , అక్టోబర్ 7 (అనంత ప్రభ)
రాప్తాడు నియోజకవర్గం రూరల్ మండలం కట్టకిందపల్లి గ్రామానికి చెందిన బెడదూరి భవి రెడ్డి నూతన గృహ ప్రవేశానికి హాజరైన రాప్తాడు మాజీ ఎమ్మెల్యే నియోజకవర్గం సమన్వయకర్త తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి గారు..

వాల్మీకి మహర్షి అందరివాడు..!

రాప్తాడు , అక్టోబర్ 7 (అనంత ప్రభ)
రాప్తాడు మండల కేంద్రంలో మహర్షి వాల్మీకి జయంతోత్సవము కార్యక్రమంలో పాల్గొని వాల్మీకి విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. మానవతా విలువలను, ఉన్నతమైన ఆదర్శాలను బోధించే మధుర కావ్యం రామాయణం. అటువంటి గొప్ప కావ్యాన్ని రచించిన ఆదికవి శ్రీ వాల్మీకి మహర్షి జయంతి నేడు... ఆ రామాయణం స్ఫూర్తితో ప్రతిఒక్కరూ మానవతా విలువలను పెంపొందించుకోవాలని ఆకాంక్షిస్తూ వాల్మీకి మహర్షి జయంతి సందర్భంగా వాల్మీకి విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించిన అనంతరం జిల్లా ప్రజలందరికీ శ్రీ వాల్మీకి మహర్షి జయంతి శుభాకాంక్షలు తెలిపిన రాప్తాడు మాజీ ఎమ్మెల్యే నియోజకవర్గం సమన్వయకర్త తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి పాలుగోన్నారు.

మండల సమైక్య అధ్యక్షులుగా సునీతమ్మ ఎంపిక

ఉరవకొండ, అక్టోబర్ 7 (అనంత ప్రభ)
ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ , పయ్యావుల శ్రీనివాసులు ఆదేశాల మేరకు బోధపాటి గోవిందప్ప ఆధ్వర్యంలో లత్తవరం తాండా గ్రామానికి చెందిన ఎం. సునీతమ్మ ని మండల సమైక్య అధ్యక్షులుగా ఎంపిక చేశారు. పయ్యావుల కేశవ్ కి ధన్యవాదాలు తెలుపుతూ సన్మానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో లత్తవరం తండా గ్రామం టిడిపి కార్యకర్తలు, ముఖ్య నాయకులు, ప్రజలు పాల్గొన్నారు

మహర్షి వాల్మీకి విగ్రహానికి ఘన నివాళులు అర్పించిన మంత్రిపయ్యావుల కేశవ్

ఉరవకొండ, అక్టోబర్ 7 (అనంత ప్రభ)
మహర్షి వాల్మీకి జయంతోత్సవం సందర్భంగా మంగళవారం ఉరవకొండ పట్టణంలోని మంత్రి కార్యాలయంలో మహర్షి వాల్మీకి చిత్రపటానికి పుష్పామాలాలంకరణ చేసి ఘన నివాళులు అర్పించిన రాష్ట్ర ఆర్థిక,ప్రణాళిక, వాణిజ్య పన్నులు మరియు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రివర్యులు శ్రీ పయ్యావుల కేశవ్ హాజరై నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో వాల్మీకి సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.